http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 15 ఏప్రిల్ 2025

పేజీలు : 5   వెల : 5/-


Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# అమరావతి విస్తరణ అంత తొందరెందుకు ?

అమరావతి ఏప్రిల్ 14.

అమరావతి విస్తరణపై దృష్టి పెట్టినట్లు ప్రభుత్వ వర్గాలు లీక్ చేశాయి. మరో నలభై వేల ఎకరాలు భూసమీకరణ లేదా, సేకరణ చేయాలని అనుకుంటున్నారు. కొంత మంది రైతుల నుంచి ఇప్పటికే అభిప్రాయ సేకరణ చేశారు. మొత్తం పదకొండు గ్రామాల పరిధిలో ఈ భూసేకరణ లేదా సమీకరణ ఉండే చాన్స్ ఉంది. రైతులు ఇస్తారా లేదా అన్న విషయాలు పక్కన పెడితే అసలు అంత తొందర ఎందుకన్న ప్రశ్న ప్రధానంగా వస్తోంది. అమరావతి ఇంకా రీ స్టార్ట్ కాలేదు. అభివృద్ధి చూపించిన తర్వాత కదా అసలు ప్రణాళికలు వేయాల్సింది..వాటిని ప్రజల ముందు పెట్టాల్సింది.

### అమరావతి ఇప్పటికీ నెరవేరని స్వప్నమే

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిన ఏపీకి

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

### ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
### అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
### దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



వివరాలు 2లో

# పర్యావరణ విధ్వంలో కాంగ్రెస్ బిజీ



### మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
### హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
### అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
### వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
### హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

చండీఘడ్,ఏప్రిల్14: అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి

అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేడ్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేడ్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాల్ను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు.

మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత



### వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు
### ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్దత వచ్చింది
### మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్14: తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్- ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్దత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన

మిగతా 2లో

# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

### పశువులకు సరైన దాణా పెట్టలేదు
### దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు
### టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ



అగ్నిధార
http://www.agnidharanews.com

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

-మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్,ఏప్రిల్14** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడిరచారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷%-%ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.

అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబంధు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో వీరిరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

**ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు**

**దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే**

**అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక**

**రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం**

**పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు**

**గుంటూరు,ఏప్రిల్14:** అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు.

అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. వీరిలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం వీరిలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను వీరికు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా వీరిటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

# అమరావతి భూ కేటాయింపులపై శ్వేతపత్రం

**ఎవరెవరికి ఏ పద్దతిన కేటాయించారో చెప్పంది**

**కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్**

**అమరావతి,ఏప్రిల్14(** రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు, ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఎఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లు-గా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి,

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

-మొదటి పేజి తరువాయి

.అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన

# పర్యావరణ విధ్వంలో కాంగ్రెస్ బిజీ

-మొదటి పేజి తరువాయి

ఎవరిక మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

**తిరుపతి,ఏప్రిల్14:** గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన విరిడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారనీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు- చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల ఫావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

# అమరావతి విస్తరణ -అంత తొందరెందుకు ?

అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. ఒక్క రాజధాని అనే బోర్డు సరిపోదని దాన్ని విద్య, ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా మార్చాలని చంద్రబాబు ఆలోచించి అమరావతిని ఖరారు చేశారు. ఆయన సంకల్పానికి రైతులు తోడుగా నిలిచారు. ఎక్కడైనా పది ఎకరాలు సేకరించడానికి తంటాలు పడే పరిస్థితుల్లో వేల ఎకరాలు సమీకరించారు. అంతా అద్భుతమే. కానీ ఆయన ఓడిపోవడంతో జగన్ రావడంతో అది శ్మశానం అయిపోయిందని వైసీపీ నేతలే తేల్చారు. రెండో సారి అధికారంలోకి చంద్రబాబు వచ్చే వరకూ అంతే. ఇప్పుడు మళ్లీ అమరావతికి రెక్కలు వస్తున్నాయి. నిధులు వస్తున్నాయి. నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. పది నెలలు అయినా పనులు ప్రారంభం కాకపోవడంతో సహజంగానే స్టేక్ హోల్డర్లలో అసంతృప్తి కనిపిస్తోంది.

**ముందు అమరావతిలో ప్లాన్ చేసిన పనులు శరవేగంగా సాగితే నమ్మకం !**

అమరావతి తొలి దశను అద్భుతంగా ప్లాన్ చేశారు. కానీ వాటి అమలు సంగతేమిటన్నది ఇప్పుడు ప్రశ్న. మొదటి సారి అమరావతికి పునాదులు పడ్డాయి. రెండో సారి గెలిచిన వెంటనే ఆ పునాదుల మీద నుంచి నిర్మించేస్తారని రెండేళ్లలో తొలి దశ అమరావతిని చూడొచ్చని అనుకున్నారు. పది నెలల అయింది. ఇప్పటికి రీటెండర్లు పూర్తి చేసి పనులు అప్పగించారు. రుణాలు, నిధుల సమీకరణలో ముందడుగు వేశారు. కానీ ప్రజలు ఇవన్నీ చూడరు. పనులు ఎక్కడి వరకు వచ్చాయో చూస్తారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పటి వరకూ రీస్టార్ట్ కాలేదు. పనులు సాగుతూ ఉంటేనే ప్రజలకు నమ్మకం వస్తుంది.

**ఏడాదిన్నర తర్వాత అభివృద్ధి చూపించి అప్పుడు భూసేకరణ లేదా సమీకరణ ప్లాన్ చేస్తే బెటర్**పనులను ఈ నెలలోనే ప్రారంభిస్తామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఏడాదిన్నరలో కోర్ క్యాపిటల్ ను పూర్తి చేయడమే కాదు.. ఇప్పటికే భూములు కేటాయించిన సంస్థలన్నీ తమ తమ కార్యాలాయలను నిర్మించుకుని కార్యాలయాలను ప్రారంభించుకునేలా చేయాల్సి ఉంది. అప్పుడే ప్రభుత్వం చెప్పింది చేయగలుగుతుందన్న భావన వస్తుంది. అలాంటి సమయంలోనే భూసమీకరణ లేదా సేకరణ చేయడం మంచిది. ఎందుకంటే.. ఈ

# అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించిన మట్ట వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వృద్ధులకు ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# మార్చాల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అంటరానితనం కుల వివక్షత పై అలుపెరగని పోరాటం చేసి,అసమానతలు తొలగించడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప దార్శనికులని, ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తిదాత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువజన సంఘం సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నివాళులు



మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం లోని గుండూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సభను ఉద్దేశించి ప్రసంగించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఈ కార్యక్రమంలో,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, శేఖర్ గౌడ్, నాగరాజు ,అల్లుడు కృష్ణ, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించిన డొక్కా హరిదాసు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ జడ్పీటిసి డొక్కా హరిదాస్, అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో,గిర్ని లక్ష్మయ్య,ధారబాలయ్య , మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్

## ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

## టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం గుండూరు గ్రామంలోడా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖమంత్రిగా,ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన భారతరత్న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని,బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని, అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించుకుందామని తెలియజేశారు. అనంతరం గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోనిర్మాణంలో ఉన్నశ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంతో పాటు ఎంతో పురాతనమైన ప్రాముఖ్యత కలిగిన శివాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని ప్రాముఖ్యత కలిగిన పురాతన దేవాలయాల చరిత్ర ముందు తరాలకు తెలిపేల పునర్నించుకుందామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ లు కిష్టారెడ్డి, వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య,స్థానిక నాయకులు భరత్ రెడ్డి,సత్యనారాయణ,వెంకటరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నాగేందర్, మహేష్ నరసింహ,శేఖర్, పర్శరాములు, చెన్నయ్య, బండిలక్ష్మయ్య,యుగంధర్,కుమార్,ప్రసాద్,పందు,సతీష్,శ్రీశైలం, సూర్యకుమార్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప స్వామి



## సురభి బీరప్ప పండగ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెల్కపల్లి మండలం నడిగడ్డ గ్రామంలో శ్రీశ్రీశ్రీ సురభి బీరప్ప పండుగ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అనంతరం దేవాలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప స్వామి అని శ్రీ బీరప్ప స్వామి అనుగ్రహంతో కురుమ యాదవులు చల్లగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , సింగల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ సర్పంచ్ బాల గౌడ్, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభ్ రెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేత



## ఉప్పల చారి ట్రాబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామనికి చెందిన శివమ్మ భర్త వెంకటస్వామి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.

ఈ విషయ%శీ% స్థానిక బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ తుర్కలపల్లి సీనియర్ నాయకులు మండల బిసి ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, ఉప సర్పంచ్ బీరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య, పర్వతాలు ,మల్లేష్, పరుశరాములు,గ్రామ యువకులు పరుశరాములు, సురేష్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండ పల్లి మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో,పీసీసీ కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఎండి అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిడత చెన్నకేశవులు, మండల యువజన కాంగ్రెస్ కర్యదర్శి సభావత్ రాజేంద్ర నాయక్, నాయకులు హరి మోహన్ రెడ్డి, గణేష్, ఇఠముని మల్లేష్, మండల కేంద్ర పార్టీ ప్రెసిడెంట్ రమేష్ , సురేష్, శేఖర్ రెడ్డి,

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకునిసుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయరమణరావు పాల్గొన్నారు. ఈసందర్బంగాఎమ్మెల్యే మాట్లాడుతూ..భారత పౌరుల రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ముందుంటుందని అన్నారు.ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలుకు జీఓ జారీ చేసిన రాష్ట్రం దేశంలోనే తెలంగాణ మొదటిదని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఉన్న కూడలినీ మరింతగా అభివృద్ధి చేసి వాటికి అంబేద్కర్ కూడలిగా నామకరణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినూపాల ప్రకాష్ రావు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కళ్లేపల్లి జానీ, శ్రీగిరి శ్రీనివాస్, మరియు వివిధ సంఘాలకు చెందిన నాయకులు, అధికారులు, మాజీ కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ప్రజలు పాడి పంటలతో చల్లగా ఉండాలి

## గ్రామ ప్రజలతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు

## టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** అమనగల్ మండలం చెన్నంపల్లి (మాలేపల్లి) గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరై ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,స్వామి వారి ఆశీస్సులతో చెన్నంపల్లి గ్రామ ప్రజలు పాడి పంటలతో, సుఖసంతోషాలతో, ఉండాలనికోరుకుంటున్నానని,స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ రమణా రెడ్డి,మండల అధ్యక్షులు జగన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బిలి,ఆలయ కమిటీ సభ్యులులక్ష్మయ్య,వెంకటేష్, రవి,నరసింహ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,దుడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ కార్యాలయం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోనీ సి పి ఎం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడుతూ నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ, అంబేద్కర్ కులం పునాదులపై ఒక జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని అన్నారని అన్నారు.అంబేద్కర్ మనుధర్మ శాస్త్రం కు వ్యతిరేకంగా జీవితకాలమంతా అంటరానితనం కులవివక్షతపై పోరాడారని అన్నారు. ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడినదని ఆర్టికల్ 21 ప్రకారంతో ప్రతి పౌరుడు ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా రూపొందించబడినది గత పది సంవత్సరాల నుంచి కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దళితులపై దాడులు 300 రెట్లు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మన సంస్కృతిని అమలు చేయాలని చూస్తున్నది రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అంటరానితనం కులవృక్షపై పోరాడటమే మన ముందున్న



కర్తవ్యం అని అదే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అర్పించడం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, కె వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రాజు, హమాలి యూనియన్ నాయకులు బాలయ్య, వెంకటేష్ ప్రజా నాట్యమండలి కన్వీనర్ జగన్, నాయకులు కల్వకుర్తి విజయ్, బద్రి సిపిఎం నాయకులు కానుగుల వెంకటయ్య, మరియు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్థానిక దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.

అంబేద్కర్ భావజాలం ఆధారంగా నూతన భారత నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు.సామాన్యులకు విద్య, ఉపాధి అవకాశాల్లో న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామీణ యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదించారు.రహదారరుల అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరవుతాయని తెలిపారు.విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేయించిన బోర్లు, కాక చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న పారిశుద్ధ కార్మికులను సన్మానించారు.

అలాగే కమాన్ పూర్ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని దళిత సంఘాల నాయకులు ఎంపీ వంశీకృష్ణ కు విన్నవించారు. దళిత సంఘం నాయకులు కుక్క రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీ. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, నాయకులు చిప్పకుర్తి



సత్యనారాయణ, అంబటి కనకయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

అంబేద్కర్ అందరివాడని, ఆయన్ని కేవలం ఒక కులానికో ఒక మతానికి అన్వయించకూడదని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, సమతా సైనిక దళ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు హాజరై అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినం పండుగలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎల్లప్పుడూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. చిన్న వాళ్ళ నుంచి పెద్ద వాళ్ళ వరకు అందరికీ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాయకుడు.చిన్న వాళ్ల నుండి ముసలివార్ల వరకు ఆయన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని ఇచ్చాడు, అంబేద్కర్ జయంతి నాడు ఏ రంగానికి సెలవు ఇచ్చిన పాఠశాలలకు మాత్రం సెలవు ఇవ్వకుండా పాఠశాలలు నడపడం వల్ల విద్యార్థులకు విద్యాసముపార్జన జరుగుతుందన్నారు. దీనివల్ల ఎంతోకొంత విషయ పరిజ్ఞానం విద్యార్థులకు అందుతుందన్నారు. ఆయన జయంతి నాడు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అంబేద్కర్ యొక్క బాల్య, జీవిత చరిత్ర విద్య కోసం ఆయన పరితపించిన తీరు ప్రతి ఒక్క విద్యార్థి గ్రహిస్తాడు అని తెలిపారు, అంబేద్కర్ తన చిన్నతనం నుండి ఎన్నో చిత్కారాలను అవమానాలను ఎదుర్కొన్నారని. అయినా కూడా మొక్కవోని దీక్షతో పట్టుదలతో అనుకున్నది సాధించి మనందరి చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపి అందరికీ స్ఫూర్తి ప్రదాత అయ్యారని



తెలిపారు. విద్య అనేది ఉద్యోగానికి కొల మానం కాదని, విద్య వల్ల జ్ఞాన సంపాదన జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే జ్ఞానం పొందేందుకు సాధ్యమవుతుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన ఎవరు చదవనని పుస్తకాలు చదివి తన ఇంటిని గ్రంథాలయంగా మార్చిన గొప్ప నాయకుడని అన్నారు. లండన్ యూనివర్సిటీ కొలంబియా యూనివర్సిటీలలో చదివి పట్టభద్రుడయ్యారని,. ఆయన తన విద్యాభ్యాసంలో 18 డిగ్రీలను పూర్తి చేశారని తెలిపారు. అందుకే ప్రపంచం అంబేద్కర్ ని గ్రామ జ్యోతిగా కొనియాడుతున్నదన్నారు. మన దేశ పౌరులు కావడం నిజంగా మన అందరి అదృష్టంగా భావించాలని, స్త్రీల అభ్యున్నతి కోసం సమానత్వం కోసం ఆయన రాజ్యాంగ సభలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టి సభ్యులు అడిగినా అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పి మహిళా హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు.. ఆయన చేసిన కృషికి మహిళలందరూ నేడు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తూ అన్నీ రంగాలలో దూసుకుపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఆయుధంగా అందించారని, ఆయనకు ఆజన్మాంతం మనమంతా రుణపడి ఉంటామని, మనం ఏమి ఇచ్చినా కూడా ఆ మహానుభావుని రుణం తీర్చుకోలేనిమని, అందుకే కనీసం ఆయన యొక్క జయంతి, వర్ధంతి నాడైనా గ్రామాల్లో మానవత విలువలను పెంచేందుకు బలగం సినిమా ప్రదర్శించిన మాదిరిగా అంబేద్కర్ గారి చిత్రాన్ని ప్రదర్శించాలని కోరారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు, సమతా సైనిక దళ్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో డా.,బిఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన అధికారులు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో డా.,బిఆర్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది,తహశీల్దార్ కార్యాలయంలో



తహశీల్దార్ విజయ్ కుమార్,సిబ్బంది , మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మసూద్ షరీఫ్,సిబ్బంది అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్ చిత్రపటానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి నివాళు లర్పించారు.

# తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికునికీ గాయాలు



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సుద్దాల గ్రామానికి చెందిన వంగమల్లయ్య ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే ఆదివారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడడంతో హుటా హుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్లోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కల్లు అమ్మడం ద్వారా తమ జీవనోపాధి కొనసాగిస్తున్నామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకున్నారు.

# మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ మంథని :** మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు.మంథని మండలంలోని పలు గ్రామాల నుంచి మాల మహానాడు సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంథని పట్టణంలోని మాల మాహనాడు భవనం నుంచి ర్యాలీగా బయలుదేరి మంథని పురవీధుల నుండి నృత్యాలు చేసుకుంటూ జై భీమ్,జై మాల అనే నినానాలతో మంథని పట్టణం మార్మోగింది.అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి పౌరుడు నడుచుకోవాలని అన్నాడు. అనంతరం మాల మహానాడు సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలకు న్యాయం చేశాడని కొనియాడారు. మహిళలు,మాల సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు నూకల బాణయ్య,నూకల శంకర్, జంజర్ల రాజు,ఆర్లబాపు, రాదండి శంకర్,అప్పల పోచమల్లు,జంజర్ల శ్రీనివాస్,జంజర్ల శేఖర్, ఆర్ల నాగరాజు,ఎరుకల ప్రవీణ్,కారంగుల తిరుపతి,బడికల నరసయ్య,ఎరుకల వెంకటి,ఎరుకల మధు, మాల మహానాడు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్,( రామగుండం)** పదోన్నతి పొందిన వాంకిడి మండలానికి చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు అంబేద్కర్ జయంతి సందర్భంగా బుద్ధ విహార్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. వాంకిడి పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐ గా విధులు నిర్వహించిన జాడి శ్యామ్ రావు ఇటీవల ఎస్ ఐ గా పదోన్నతి పొందగా ఇదే మండలంలోని సరాండి గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పద్ధతి పొందగా వీరిని భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ జాడి శ్యామ్ రావు విధి నిర్వహణలో ఎంతో ఓర్పుతో వ్యవహరించే వారని ప్రజల మన్ననల తోపాటు ఉన్నత అధికారుల మెప్పు పొందడం వల్ల ఉన్నంత స్థితికి చేరుకున్నారని ,అలాగే దుర్గం తిరుపతి కూడా తన విధి ధర్మాన్ని చక్కగా నిర్వర్తించడం వల్ల ఈ రోజు పదోన్నతి పొందారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు హొండ్రే గోపినాథ్,బౌద్ధ సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ సంఘం కోశాధికారి ఉప్రే విజయ్, ఎస్ ఎస్ డి బాధ్యులు దుర్గం సందీప్,నాయకులు రోషన్ ఉప్రే,అరుణ్ ప్రసాద్, ఉప్రే,బల్వంత్, దుర్గ మనోజ్, నాగ్సేన్, నూతన్, తదితరులు పాల్గొన్నారు

# మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో.. ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 14 :** బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో.. అంబేద్కర్ చిత్ర పటానికి కి పూల మాల వేసి,ఘనంగా నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని రచించడంలో ప్రధాన పాత్ర వహించారు. ఆయన అణగారిన వర్గాల(దళితుల) హక్కుల కోసం పోరాడారు. సమానత్వం, స్వాతంత్ర్యం, బహుళత్వం వంటి విలువల్ని భారత రాజ్యాంగంలో ప్రతిఫలింప జేశారు. మరియు దేశానికి చేసిన సేవల వల్ల ఆయనను "భారత రాజ్యాంగ శిల్పి"గా అభివర్ణిస్తారు,అని కొనియాడారు.ఈ కార్యాక్రమములో పి.కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారి,వి. శ్యామ్ సుందర్, సానిటరీ ఇన్స్పెక్టర్,బి. శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్,ఈ. వసంత్,జూనియర్ అసిస్టెంట్,వినయ్ సామ్యూల్,జూనియర్ అసిస్టెంట్,రాజన్న, భిక్షపతి,లింగయ్య వార్డు ఆఫీసర్లు ఏ. రఘు రామ్, ఐ/సి. టి. ఎం.సి పబ్లిక్ హెల్త్ వర్కర్ రాజశేఖర్, భాను,సిస్టం అసిస్టెంట్ వి. ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ .



**అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా)** జహిరాబాద్ నియోజకవర్గ ము,స్థానిక జహీరాబాద్ పట్టణంలో అంబెడ్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అంబెడ్కర్ అందరివాడు అని ప్రపంచం గుర్తించిన మేధావి అని, అంటరానితనం వీరోచిత పోరాటం చేసిన గొప్ప తిరుగుబాటుదారుడాని అన్నారు . దేశానికి రాజ్యాంగాన్ని అందించి అందరికీ సమాన హక్కులు కల్పించారని, ఓటు అనే ఆయుధాన్ని దేశ ప్రజలకు హక్కుగా ఇచ్చారని, దేశం కోసం ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు ,మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ ,ఏఎంసీ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసి అశోక్ ,కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు , శుక్లవర్ధన్ రెడ్డి , ఖాజా , నాయీమ్ , మొయిజ్ , స్వామి , వివిధ విభాగాల నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా డా,,బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలవ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత,డ్రాఫ్ట్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ని సోమవారం
ఘనంగా నిర్వహించడం జరిగింది, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘల ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్ల తో పురవిధులగుండా ర్యాలీ నిర్వహించి పిల్లలు, పెద్దలు, యువకులు, పలువురు నాయకులు, అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## నంచర్ల గ్రామంలో పట్టపగలే చోరీ



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్,:**మండలం నంచర్ల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న సంచలన ఘటన స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు గ్రామంలోని ప్రధాన రోడ్డుకు దగ్గరలో ఉన్న ఒక దుకాణంలో వాటర్ బాటిల్ కొనాలని పేరుతో వచ్చారు. బాటిల్ ఇవ్వమని అడిగిన క్షణమే, ఆ మహిళపై స్ప్రే చేశారు.దీంతో ఆమె స్పృహ కోల్పోయి కిందపడింది. అనంతరం దొంగలు కౌంటర్‌లో ఉన్న ఇంట్లో ఉన్న డబ్బులు, బంగారం, నగదు అపహరించి పరారయ్యారు. సంఘటన చోటుచేసుకున్న వెంటనే ఆమెను తేరుకునే లోగా పరారయ్యారు. డబ్బులు బంగారం ఎంత పట్టికెల్లారని ఇంకా వివరాలు తెలియవలసి ఉంది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు. దర్యాప్తు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో సంక్షేమమే పాలన

### మచ్చుపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**అగ్నిధారన్యూస్ ముత్తారం :** ముత్తారం మండలంలోని మచ్చుపెట గ్రామంలో చౌరస్తా లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ
ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని,భావితరాలకు అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు.దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి,దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని.ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు.అనంతరం
ఖమ్మంపల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో,ఖమ్మంపల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో,మంథని నుంచి ఓడేడు వరకు19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో శంకుస్థాపన చేయడం జరిగింది మచ్చుపేట గ్రామం లోని పగుళ్లగుట్ట దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని,వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు,విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు.నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని,దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ,మండలం ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్,ఎస్సీ సెల్ బిసి సెల్,మైనార్టీ సెల్,మహిళా కాంగ్రెస్,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను అందజేసిన రామగుండం ఎస్సై




అగ్నిధార న్యూస్,( రామగుండం) రామగుండం పట్టణానికి చెందిన సాయి భగత్ మొబైల్ ఫోన్ అయోధ్య నగర్ లో సోమవారం పోగొట్టుకున్నారు. విషయం రామగుండం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంధ్యారాణికి ఫిర్యాదు చేయడంతో వెంటనే మెసేజ్ స్పందించి పోలీస్ అప్రమత్తం చేసి సెల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని దొరకబట్టి సాయి భారత్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి కిరణ్ గౌడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ 134వ జయంతి - రంగారెడ్డిపల్లిలో విగ్రహ ఆవిష్కరణ

**అగ్నిదార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:**రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని మహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గండీడ్ మండలంలోని రంగారెడ్డి పల్లి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: "అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుంటూ సమానత్వాన్ని ప్రతియువకుడు అభివృద్ధి చేసుకోవాలి" అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కేఎం. నారాయణ, జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, నాయకులు అనంతలక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయం అంబేద్కర్ జీవితం





**అగ్నిధారన్యూస్,( రామగుండం) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 జయంతి వేడుకలను పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పెర్క శివశంకర వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి ప్రతి ఒక్కరు ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని,, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, పల్లె సదానందం, ఎండి శుకూర్ కనుకుంట్ల సదానందం, పెరక రాజేందర్, పెరక హనుమంతు, పల్లె విజయ్ మాజీ ఎంపీటీసీ పల్లె లక్ష్మి అంజయ్య, లెనిన్,శంకర్, సమ్మయ్య, విద్యాసాగర్ రెడ్డి, మెట్ట లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

## - రాష్ట్ర ఐటి, పరిశ్రమలు , శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు

## - రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

## - మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు

## - 101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని :** రాజ్యాంగ స్పూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ....

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు.భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

**101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన :**

మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులకు 11 కోట్ల 90 లక్షలు, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు 30 కోట్లు, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

**అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలి :**

పగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు.

**బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు :** ప్రపంతంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడంలో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని, స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్పూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి మందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్పూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు.దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన స్పూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకుడు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. మంథని పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటావని అన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, సన్న బియ్యం సరఫరా. వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్ అండ్ బి ఎస్.ఇ. కిషన్ రావు,ఈ ఈ భావ్ సింగ్ , ఆర్డీవో సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు అంబేద్కర్

## ఆయన రాజ్యాంగం ద్వారానే సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలతో నివాళి

## వనపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు నివాళులు



**వనపర్తి ఏప్రిల్ 14( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ ):** రాజ్యాంగ నిర్మాతగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు అన్నారు.అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. వనపర్తి నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండలకేంద్రాలు, గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళు లర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు,అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు అంబేద్కర్ఆయన రాజ్యాంగం ద్వారానే సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలతో నివాళి

## వనపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు నివాళులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాజ్యాంగ నిర్మాతగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు అన్నారు.అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. వనపర్తి నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండలకేంద్రాలు, గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళు లర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్పూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మెన్. విష్ణు వర్ధన్ రెడ్డి,మార్కెట్ ఛైర్మెన్. శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు. చందర్, నాయకులు సతీష్ కుమార్, బ్రహ్మం, సత్యం సాగర్,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.బి ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.శివసేన రెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్పూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మెన్. విష్ణు వర్ధన్ రెడ్డి,మార్కెట్ ఛైర్మెన్. శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు. చందర్, నాయకులు సతీష్ కుమార్, బ్రహ్మం, సత్యం సాగర్,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్థితి,గతులను మార్చిన మహోన్నత వ్యక్తి అంబ్కేదర్

## డాక్టర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం కావాలి. మంత్రి సుభాష్

**కె. గంగవరం, ఏప్రిల్ 14(:** రాజ్యాంగ రచన ద్వారా దేశ స్థితి, గతులను మార్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా కే గంగవరం మండలం గంగవరం మెయిన్ రోడ్ లోను, సత్యవాడ, అముజూరు గ్రామంల్లో జరిగిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశాల్లో మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు కృషి చేసిన చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి



కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వర్తించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు.

అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహనీయుడు అంబేద్కర్ అని మంత్రి సుభాష్ తెలిపారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ...1990లో అప్పటి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత అవార్డు భారత రత్నను ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన కారణంగానే భారతదేశం సురక్షితమైన పాలకుల చేతిలో ఉందన్నారు. నిరంకుశ పాలకుల కోరలను ఓటు అనే వజ్రాయుధంతో పీకే శక్తిని ప్రజలకు అంబేద్కర్ ఇచ్చారన్నారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల అభ్యున్నతికి, పీ-4 కు శ్రీకారం చుట్టారని మంత్రి సుభాష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, దళిత సంఘాల నాయకులు , ప్రజా సంఘాల నాయకులు,కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్దేశకుడు సమ సమాజ నిర్మాణ కృషివరుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. సీనియర్ సివిల్ జడ్జి



**రామచంద్రపురం, ఏప్రిల్ 14 :** డాక్టర్ బి .ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న అందరికీ ఆప్తుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు రామచంద్రపురం బార్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కట్టుబడి జీవించాలని ఆయన అన్నారు.దారి దీపం పత్రికా సంపాదకులు డివివిఎస్ వర్మ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ చేసిన పోరాటం వర్ణనాతీతమణి అటువంటి పోరాటపటిమ సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలు అక్రమాలు అమానుషాల పట్ల చేయాల్సిన అవసరం బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకు సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహం మూర్తి , ఉపాధ్యక్షులు గోవర్ధన మల్లేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చర్ కార్యదర్శి సాదే నారాయణ రావు ,కోశాధికారి చింతపల్లి శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధి లకాని పద్మ కమల కుమారి సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ మహేష్ కుమార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



## ఘనంగా నివాళులు అర్పించిన ఎస్సీ సంఘం నాయకులు

**ఏప్రిల్ 14,సోమవారం, ఏలూరు,**ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం, ప్రజా సంఘాలు, కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై, దేశ ప్రజల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు. బహుముఖ ప్రజ్ఞాపాటవాలు కలిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలు సంస్కరణలకు బీజం వేసిన దార్శనికుడని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకున్న ఎన్డీఏ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఆంజనేయులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు, లంకపల్లి మాణిక్యాలరావు , ఎరికిపాటి విజయ్ కుమార్, నూతలపాటి నవీన్ రాజు, పల్లి విజయకుమార్, దయాల ప్రదీప్, పిడిగే రాకేష్, పిట్టా రాహుల్, లంకపల్లి బాలు, సిహెచ్ నాని, తదితరులు పాల్గొన్నారు.

# పెడన నియోజకవర్గం లో వాడ వాడలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





## పెడన వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము ఆధ్వర్యంలో

**పెడన ఏప్రిల్ 14. :** భారత రాజ్యాంగ నిర్మాత DR B R అంబేద్కర్ గారి 134 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు గూడూరు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పెడన వైస్సార్సీపీ పార్టీ కార్యాలయము నందు నిర్వహించబడిన అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమంలో తదుపరి మున్సిపల్ కార్యాలయం ఎదుట వున్న అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులు అర్పించుటలో పెడన నియోజకవర్గ సమన్వయ కర్త ఉప్పాల. రమేష్(రాము) గారితో పాటు పాల్గొని అంటుపిమ్మట పెడన బస్టాండ్ ఎదురుగా వున్న శ్రీ గణపతి సాయి శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానమును రాము గారితో పాటు దర్శించిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ సంగా. మధుసూదనరావు గారు. గౌరవ ఎంపీపీ గారికి పలు గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది.

:- మొదటిగా గూడూరు గ్రామంలోని మద్దాల SC కాలనీ
:- శారదాయపేట SC కాలనీ
:- తుమ్మలపాలెం పాత SC కాలనీ
:- తుమ్మలపాలెం కొత్త SC కాలనీ
:- తరకటూరు SC కాలనీ నందు ఇలా పలు గ్రామాలలో అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులు అర్పించారు.సదరు కార్యక్రమంలో వీరితో పాటు స్టేట్ Sc సెల్ అధ్యక్షులు కారుమంచి. కామేశ్వరరావు గారు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పర్ణం. పెదబాబు గారు, మాజీ pacs అధ్యక్షులు మున్నా గారు, సర్పంచ్ కోడె. రేణుకదేవి గారు, వైస్సార్సీపీ నాయకులు కోడె. వెంకటేశ్వరరావు గారు, జంపన. అవినాష్ గారు మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు Dr BR అంబేద్కర్ గారి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అయినవిల్లి, ఏప్రిల్ 14** భారతరత్న ,ప్రపంచ మేధావి డా. బి.అర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా అయినవిల్లి లంక శివారు అంబేద్కర్ నగర్ గ్రామంలో యూత్ సభ్యులు. గ్రామ ప్రజల ఆద్వర్యం లో జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా దళిత ఉద్యమ నాయకులు కారెం శివాజీ తనయులు కోనసీమ కేర్ హాస్పిటల్ అధినేత డా.కారెం రవితేజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ,ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూల మాల అలంకరణ చేసి ,అంబేద్కర్ స్టాట్యూ దగ్గర యూత్ వారు ఏర్పాటు చేసిన లైబ్రెరీ ని ప్రారంభించారు , అంబేద్కర్ ఆలోచనా విధానమే ఈ దేశానికి శరణ్యం అని ఆయన ఆశయాల ప్రకారం పేద ప్రజల కు అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని అన్నారు జయంతి సందర్భంగా గ్రామస్తులు ,యూత్ ఆధ్వర్యంలో 500 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు, డాక్టర్ రవితేజ సేవలు కొనియాడుతూ ఆయన్ని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు ఈ కార్యక్రమంలో జి వి వి సత్యనారాయణ జి వెంకటేశ్వరావు మడికి నాగభూషణం ఎన్ సత్యనారాయణ జి.ప్రభాకర్ జి.స్టాలిన్ కె రాంబాబు వి రత్నం గ్రామ ప్రజలు యూత్ వారు పాల్గొన్నారు

# వివక్ష ఏ రూపంలో ఉన్న ఖండించ వలసిందే



**రాజోలు ఏప్రిల్ 14 (వీ:** కేవలం కులవివక్ష పట్లే కాదు, వివక్ష ఏ రూపంలో ఉన్న ఖండించ వలసిందేనని బహుజన సమాజ్ పార్టీ రాజోలు నియోజకవర్గ అధ్యక్షులు ఆకుమర్తి భూషణం అన్నారు. మహిళల పట్ల గాని, పేదల పట్ల గాని, ఇతర మతాల పట్ల గాని వివక్ష చూపుతూ కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడినంత మాత్రాన అంబేద్కర్ వాదులము కాలేమని ఆయన అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలలో ఆయన విగ్రహాలకు పుష్పాలంకరణ చేసి నివాళి అర్పించిన సందర్భంలో ఆయన ఈ మేరకు స్పందించారు. సమసమాజ స్థాపనకు కృషి చేయడమే ఆయనకు నిజమైన ఘన నివాళి అని , ఎస్సీలు మాత్రమే కాక మహిళలు, కార్మికులు, పేదలు బీసీలు, ఎస్టీలు, మత మైనారిటీలు ఆయన సాధించిన హక్కులను వినియోగించుకుంటున్న వారేనని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అంబేద్కర్ అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**కే గంగవరం మండలం, ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కే






గంగవరం మండలం దంగేరు గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే గంగవరం మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జానీ భాష హాజరై జెండా ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రపంచ మేధావిగా ఎన్నో డిగ్రీలు సంపాదించి పేద వర్గాలకు కొరకు అహర్నిశలు పాటుపడిన వ్యక్తిని ఈరోజు గౌరవం మాకు దక్కిందంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ సాధించిన ప్రగతి అని అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని కల్పించిన మహానుభావుడని ఆయన అందరి భవిష్యత్తులో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పిశెట్టి వెంకటరమణ మాజీ సర్పంచ్ రావిపాటి వెంకట గణేష్ చౌదరి కార్యదర్శి సి వి సత్యనారాయణ సిద్ధార్థ యూత్ గ్రామ పెద్దలు జన సైనికులు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు

# గూడూరు లో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**గూడూరు ప్రిల్ 14. :** పాత, కొత్త తుమ్మలపాలెం దళితవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కోడే రేణుక దేవి అధ్యక్షతన జయంతి వేడుకల్లో భాగంగా దళిత నాయకులు కార్యకర్తలు బాణసంచా కాల్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సర్పంచ్ కోడె రేణుక దేవి, మండలం ఎంపీపీ సంఘ మధుసూదన్ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కారుమంచి కామేశ్వరరావు, మండల ఎక్స్ కన్వీనర్ పర్ణం పెదబాబు, PACS EX చైర్మన్ మున్నా, దళిత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**కపిలేశ్వరపురం ఏప్రియల్**గ్రామం సచివాలయం లో సర్పంచ్ వీధి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారత్ వంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించి,ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన బి ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు అని సర్పంచ్ వీధి వెంకట రెడ్డి కొనియాడారు. బడుగు బలహీనవర్గాల వారికి విద్య,ఉద్యోగ,రాజకీయ రిజర్వేషన్ లు ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించిన అంబేద్కర్ ఆశయాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అనంతరం సర్పంచ్ వీధి వెంకట రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. కేదార్లంక గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని వీధి వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వరరావు,రంకిరెడ్డి వెంకటేశ్వరరావు, వీధి ప్రసాదు, యఱ్ఱంశెట్టి తాతాజీ, కోణాల వెంకన్న బాబు, కార్యదర్శి మధుసూదన్ రావు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ,ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు ,పంచాయతీ పాలకవర్గం అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరం ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ప్రమాణస్వీకారం





**ముమ్మిడివరం ఏప్రియల్ 1:** ముమ్మిడివరం మండలం లో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో హాస్పటల్ అభివృద్ధి కమిటి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాథుర్, హెచ్ డి ఎస్ కమిటీ చైర్ పర్సన్ దాట్ల బుచ్చిబాబు సమక్షంలో దంగేటి శ్రీనివాస్, బద్రి రమా,వెంకటరమణ, కుంచే శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సాయి శృతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, దాట్ల పృథ్వీరాజ్, గొలకోటి దొరబాబు,తాడి నరసింహారావు,పొద్దోకు నారాయణరావు,దొమ్మేటి రమణ కుమార్ , చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, మిమ్మితి చిరంజీవి, యాళ్ల ఉదయ్,ములపర్తి బాలకృష్ణ, కట్టా సత్తిబాబు, కాశి లాజర్, గుద్దటి జమ్మి, స్వామి నాయుడు, కర్రీ శ్రీను, పాయసం చిన్ని, మెండి కమల, వాసంశెట్టి అమ్మాజీ , పెదపూడి రుక్మిణి, కుడిపూడి మల్లేశ్వరి, ముమ్మిడివరపు వరలక్ష్మి, నీతిపూడి వంశి, బూరుగు కళ్యాణి లతోపాటు పలువు పాల్గొన్నారు.

# లిటిల్ అంబేద్కర్ బిగ్ ఇన్స్పిరేషన్ కార్యక్రమంలో మాచర విద్యార్థుల ప్రతిభ



**కపిలేశ్వరపురం ఏప్రియల్ 1** కపిలేశ్వరపురం మండలం మాచర గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.లిటిల్ అంబేద్కర్ బిగ్ ఇన్స్పిరేషన్ కార్యక్రమం లో భాగంగా చిన్నారులు, విద్యార్థులు తమ ప్రతిభ చూపించారు.నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 జయంతి సందర్భంగా మాచర గ్రామంలో జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐ లవ్ అంబేద్కర్ గ్రూపు వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు అంబేద్కర్ విగ్రహానికి పూలదండలతో ఆవిష్కరించారు. అనంతరం చిన్నారుల అంబేద్కర్ బిగ్ ఇన్స్పిరేషన్ టైటిల్ తో ఎలక్యూషన్ పోటీలు నిర్వహించారు.ప్రథమ బహుమతి నక్క విజయ్ కుమార్ ద్వితీయ విభాగంలో సాదే మహేష్ తృతీయ విభాగంలో ఎస్ పృథ్వీతేజ గెలుచుకున్నారు. పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసా పత్రం అందించారు. ముఖ్యఅతిథిగా షేక్ మీరా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ చేతుల మీదుగా బహుమానాలు అందుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ అధికారులు నాయకులు అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా గున్నేపల్లిలో గ్రామసభగొలకోటి దొరబాబు



**ముమ్మిడివరం ఏప్రియల్ 14వీ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చెయ్యేరు గున్నేపల్లి గ్రామ పంచాయతీలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నిర్వహించిన చట్ట బద్ధమైన గ్రామసభ జరిగింది.ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గొలకోటి దొరబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ముమ్మిడివరం నియోజకవర్గ యువ నాయకులు మరియు టి.కొత్తపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దాట్ల పృథ్వీరాజ్ విచ్చేసారు జరిగింది.పృధ్వీరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే వలనే మన దేశాన్ని సమర్థవంతంగా పరిపాలించు కొంటున్నామన్నారు ఆయన తో పాటు తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొద్దోకు నారాయణరావు మరియు టీడీపీ నాయకులు కుంచనపల్లి నారాయణ గ్రామసభలో పాల్గొనడం జరిగినది.ఈ గ్రామ సభలో గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రస్తుతము జరుగుతున్న అభివృద్ధి మరియు భవిష్యత్తులో చేయవలసిన అభివృద్ధి గురించి చర్చించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సి హెచ్ గున్నేపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాళ్ల ఉదయ్,హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బోగిశెట్టిశ్రీనివాసరావు,ఈవో పిఆర్ %ఆ% ఆర్డీ సిహెచ్.లక్ష్మీ కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి కె.ఇందుమతి కృష్ణవేణి, వీఆర్వో ఎస్.శ్రీనివాసరావు మరియు సచివాలయం సిబ్బంది, హెల్త్ సిబ్బంది ,అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు..

**తిరుపతి జిల్లా నాయుడు పేట మండలం**
నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు. ఆశా చెంచు కృష్ణయ్య
?? న్యాయవాద వృత్తిలో చట్టాలు శాసనాలు చేసినటువంటి మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. ఎం. సోమశేఖర్ ?? పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. పసల గంగా ప్రసాద్?? బడుగు బలహీన వర్గాలకు మొట్టమొదటిగా ఓటు హక్కు కల్పించినటువంటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. చంద్రగిరి హరిబాబు ?? తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణంలో నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు . ఆశ చెంచు కృష్ణయ్య ఆధ్వర్యంలో.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ గారి చిత్రపటానికి సీనియర్ న్యాయవాది ఎం సోమశేఖర్ కరిచే పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అనంతరం ప్రతి ఒక్క న్యాయవాది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పములతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు ఆశా చెంచు కృష్ణయ్య మాట్లాడుతూ. భారతదేశానికే ఎక్కడ లేని విధంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. దిశా నిర్దేశాన్ని అందించినటువంటి వ్యక్తి. మరియు భారత రాజ్యాంగ రూపకల్ప నా చేసినటువంటి ఘనుడు న్యాయ చట్టాలను అమలుపరిచేటువంటి ఘనత మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి దక్కుతుందని మంచి మహోన్నత వ్యక్తిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. న్యాయవాదులు.%+ఋఖ% కిషోర్ .పసల చంగయ్య. సిహెచ్ నారాయణ. రమణయ్య.. పేర్నాటి వెంకటేశ్వర్లు. పొట్లపూడి శ్రీనివాసులు. షేక్ రఫీ చంద్రగిరి హరిబాబు.మేర్లపాక శ్రీనివాసులు. అంజయ్య. నిత్య. చంద్రగిరి అమర్నాథ్. పేర్నాటి కిరణ్ .ఆశా కిరణ్ కుమార్ .మొహిద్దీన్. పరశురాం .సుధీర్ సునీల్. ధారా రవి. సుబ్రహ్మణ్యం.నిరంజన్. భావన్. పెంచలరావు. వెంకటేశ్వర్లు చిరంజీవి. సురేష్. తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం..

## మంగళపూరి సురేష్ మాదిగ



**తిరుపతి జిల్లా బాలాయపల్లి** మండలంలో బైరవరం గ్రామం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మంగళపూరి సురేష్ మాదిగ హాజరయ్యారు. అనంతరం మంగళపూరి సురేష్ మాదిగ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి అంటరానితనాన్ని ఎదుర్కొని ప్రపంచంలోనే పెద్ద భారత రాజ్యాంగాన్ని నిర్మించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు. సమాజంలో అనేక వర్గాల్లో సమానత్వం కోసం జ్ఞానం కోసం పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని బడుగు బలహీన వర్గాల కోసం ఎంత పోరాటం కైనా త్యాగం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగళపూరి రాగమ్మ, సీనియర్ నాయకులు ప్రశాంత్ మాదిగ, మండల అధ్యక్షులు,రాజ్ కుమార్ మాదిగ, హేమంత్ మాదిగ, శ్రీను మాదిగ,వెంకటేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# "భారత రాజ్యాంగ సృష్టికర్త " డాక్టర్ "బిఆర్ .అంబేద్కర్ 134 వ జయంతి




## పట్టణంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్ సి - యస్ టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో కళాజ్యోతి కూడలిలో ఉన్న "అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా" నివాలులు అర్పించారు.

**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్ 14** ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆషాజ్యోతి , పేదలపాటి పెన్నిధి , భారతదేశంలొ యస్ సి , యస్ టి కుటుంబాలు విద్యా ఉద్యోగపరంగా , రాజకీయాలలో వార్డ్ మెంబెర్స్ నుంచి ఉన్నత పదవులు అనుభవిస్తున్నారంటే అది అంబేద్కర్ "కృషే కారణం" అని అన్నారు , ప్రస్తుతం సమాజంలో యువతీ యువకులు అంబేద్కర్ ఆదర్శంగా తీసుక్వోలన్నారు.ఈ కార్యక్రమంలొ దేవరకొండ రమేష్ , యం. చౌడప్ప , కునుతూరు గోపాల్ , గరుడంపల్లి నారాయణస్వామి , టైలర్ అజంతా కిష్ట , సాకే వెంకటేష్ ,కుళ్లాయప్ప ,నాగార్జున , కొండన్న , శ్రీనివాసులు , సుబ్రహ్మణ్యం ,యన్. రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిద్దాం



## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కే వి రమణ

**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 14వ తేదీ** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఫాసిస్ట్ మనవారి సిద్ధాంతానికి వ్యతిరేకంగా జరపాలని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జంగారెడ్డిగూడెం బోస్ బొమ్మ సెంటర్లో అంబేద్కర్కు నివాళులర్పిస్తూ కార్యక్రమం జరిగింది. భారత రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఇంటిలించాలని సిపిఐ ఎంఎల్ న్యూటన్ ప్రసి కమిటీ జిల్లా సభ్యులు కెవి రమణ పిలుపునిచ్చారు. పీడిత ప్రజల సంక్షేమం కోసం దేశంలో అన్ని కులాలలో సమానత్వం సాధించాలంటే ఏమి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలరని అన్నారు. పౌర ప్రజాస్వామ్యపు హక్కులపై రాజ్యాంగంలో అనేక రక్షణ చట్టాలు కల్పించారని కానీ నేడు కేంద్రంలో అధికారం చాలా ఇస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై తీవ్ర నిర్బంధం కొనసాగిస్తుందని ప్రతిపక్ష పార్టీల మీద అనేక తప్పుడు ఆరోపణలు చేస్తూ జైల్లో నిర్బంధిస్తున్నారని కార్పొరేట్ సంస్థకు అనుకూలంగా ఫాసిస్టు విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. దేశంలో ఆదివాసీలపై దళితులపై మైనార్టీలపై మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని పేరుతో మతం పేరుతో విభజించి పాలించు అని పీడత వర్గాలపై తీవ్రమైన దాడులు చేస్తున్నారని ఉన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా అన్ని వర్గాల పేద ప్రజానికం ఐక్యంగా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి బంగారయ్య, ముప్పిడి రామకృష్ణ మర్రి రవి కలపాల రాము, వివో డబ్ల్యూ నాయకురాలు ఏ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి జనసేన పార్టీ ఉపాధ్యక్షుడికి తల్లి కి అశ్రు నివాళి అర్పించిన

## జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రజో న్ కో కన్వీనర్ కొరియర్ శ్రీను





**పెడన ఏప్రిల్ 14. :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు గొట్రూా రవికిరణ్ గారి అమ్మ గారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా జోన్ కో కన్వీనర్ కొరియర్ శ్రీను

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com